


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,22 జూన్ 2025 — 8 పేజీలు


### రాజకీయ ముసుగులో
# రౌడీయిజం చేస్తే ఉపేక్షించం

- జగన్ అండ్ టీంకు యోగా అత్యవసరం
- యోగాతో జగన్ మానసిక స్థితి కుదుటపడుతుంది
- అసాంఘిక శక్తులకు ఓదార్పు యాత్రలా..!
- యోగాంధ్రతో ప్రపంచం ఆంధ్ర వైపు చూస్తుంది
- రాష్ట్రంలో జగన్ సినిమా ముగిసింది - శుభం కార్డు పడింది
- మీడియాతో మంత్రి సుభాష్ ఆసక్తికర వ్యాఖ్యలు



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే సహించేదిలేదని, జగన్ లండన్ మందులు వికటించిన నేపథ్యంలో జగన్ అండ్ టీంకు యోగాఅవసరమని,యోగాతో కచ్చితంగా మానసిక స్థితి కుదుటపడుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం సాయంత్రం రామచంద్రపురంలో క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జగన్ రప్పా రప్పా నరకటం అనే పదాన్ని సినిమాల్లో డైలాగులుగా చెబుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజం,హింసను ప్రేరేపించేలా పరామర్శ యాత్రలు చేపట్టి కొట్టండి, చంపండి,వార్ డిక్లేర్ అంటూ చేసే హింసా నినాదాల్ని ఇస్తున్నారని దీన్ని సమాజం క్షమించదన్నారు. సినిమాల్లో మనుషుల్ని చంపే డైలాగులు సమర్థిస్తూ తన వ్యాఖ్యల్లో తప్పేముందని సమర్ధించుకోవడం హాస్యాస్పదమన్నారు. జగన్ కు ఇదేం మానసికస్థితి, ఇదేం రోగమంటూ ఎద్దేవా చేశారు. జగన్‌కు లండన్ మందులు పనిచేయలేదు.. కనీసం యోగాతోనైనా ఆరోగ్యం సక్కబడుతుంది.. యోగా ప్రాక్టీస్ చేయండని సూచించారు. రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల మంది ప్రజలు యోగా పట్ల అవగాహన పెంపొందించుకున్నారని, జగన్ అండ్ టీం కూడా యోగ చేస్తే మానసిక స్థితి కుదుటపడుతుందిని చలోక్తులు విసిరారు. 3 లక్షల మందికి పైగా చేసిన యోగాంధ్ర నిర్వహణపై ప్రపంచమంతా ఆంధ్ర వైపు చూస్తోందని, పీఎం మోడీ, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో యోగాంధ్ర ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కిందన్నారు. జగన్‌హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతూ కొట్టండి, చంపండి అంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారనిమండిపడ్డారు. దేశంలోని ఏ రాజకీయ నాయకుడికి, రాజకీయ పార్టీకి ఈ తరహా పోకడలు లేవని ఆశ్చర్య వ్యక్తం చేశారు. సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరమని, గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడుతూ సమాజానికి ఏ సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి గురించి ఆలోచించాలన్నారు. తాను ఇంకా సీఎం అనే భ్రమలోనే జగన్ ఉన్నారని, ఊహల్లోనుంచిబయటపడాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి హింసా రాజకీయాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు

- తరువాయి 2లో..



## స్వచ్ఛాంధ్రప్రదేశ్ వైపు
# పయనిద్దాం..

**కలెక్టర్ పి.ప్రశాంతి**

-పచ్చదనం పెంపునకు ప్రతిన బూనుదాం: ఎమ్మెల్సీ సోమువీర్రాజు
-నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** అధిక ఉష్ణోగ్రతలు నివారించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని , వాటిని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఏకెసి డిగ్రీ కళాశాల సమీపంలోనిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్సీసోము వీర్రాజుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, స్థానికులతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారుఅనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాను కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్న ధృఢ సంకల్పంతోముందుకువెళుతున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛంద్ర నిర్మాణ క్రమంలో ఈ- వ్యర్థాలను (ఎలక్ట్రానిక్) సరైన రీతిలో తొలగించకపోతే వాటి నుంచి

- తరువాయి 2లో..

## ఏజెన్సీ ప్రాంతంలో విజయవంతంగా 'యోగాంధ్ర'



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో ప్రజల సహకారంతో నెల రోజులు పాటు యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో వివిధశాఖల అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులతో యోగా ఆంధ్ర కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పాల్గొన్నారు. ఈసందర్భంగా పిఓ యోగాసనాలు

- తరువాయి 2లో..

## స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా ప్రతిజ్ఞా చేయించిన
# ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

-యోగా ఆంధ్రా సాధనలో పాల్గొన్న విద్యార్థులకి ధృవపత్రాలను అందచేసిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : శనివారం జాతీయ రహదారి పై యోగాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో రాజమండ్రి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ నియోజక వర్గం శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో విశాఖపట్నంలో రాష్ట్ర ముఖ్యమంత్రి

- తరువాయి 2లో..

## యోగ ప్రక్రియను ప్రతి ఒక్కరూ
# నిత్య జీవన సరళిగా మలచుకోవాలి







**కాకినాడ,మేజర్‌న్యూస్** : శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగ ప్రక్రియను ప్రతి ఒక్కరూ నిత్య జీవన సరళిగా మలచుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రజలను కోరారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించి జిల్లా స్థాయి కార్యక్రమాన్ని స్థానిక 3 లైట్ల జంక్షన్ ఎండోమెంట్స్ ఆఫీస్ రోడ్డులో ఆయుష్ విభాగం, మున్సిపల్‌కార్పొరేషన్,వివిధశాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిథిగాను, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి.బిందుమాధవ్, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. తొలుత అతిథులు పతంజలి మహర్షి చిత్రపటానికి పూలుఅలంకరించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరంయోగాచార్య రాఘవానంద వేడుకలకు హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు,పురప్రజలు సుమారు 3వేల మందిచేయోగఅభ్యాసాన్ని,ప్రణాయామ ప్రక్రియలను చేయించారు. ఈ సందర్భంగా వివిధ యోగాసనాలను చేసేపుడు పాటించవలసిన నియమాలు, జాగ్రత్తలు, వాటి వల్ల ఒనగూడే ఆరోగ్య ప్రయోజనాలను యోగాచార్య ప్రజలకు వివరించారు. తదుపరి బ్రహ్మకుమారి రజనీ దీది రాజయోగ సాధన గురించి వివరించి, ఆహూతలచే ధ్యాన ప్రక్రియ చేయించారు. నంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

- తరువాయి 2లో..

# యోగాంధ్రా కార్యక్రమంతో ఆరోగ్య..ఆనంద ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం

**– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి – ఎమ్మెల్సీ సోము వీర్రాజు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** భారత దేశం లోని ప్రతి పౌరుడు ఆరోగ్యవంతం గా ఉండటానికి యోగభ్యాసం దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన యోగంధ్ర కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా భాగస్వాములయ్యారని చెప్పారు శనివారం ఉదయం స్థానిక గ్రాండ్ ట్రంక్ రహదారి మార్గం ఆర్ఎమ్‌సి సూర్య నమస్కారం పార్క్ లాలా చెరువు సెంటర్ వద్ద11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జిల్లా స్థాయి వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ,రాష్ట్రప్రభుత్వంయోగా సాధన కార్యక్రమం నెల రోజులుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో యోగాప్రయోజనాల పట్ల అవగాహన కల్పించడం జరిగింద న్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వామ్యం అవ్వడం పట్ల అభినందనలు తెలియ చేశారు. గత నెల రోజులుగా ఒక మిషన్ మోడ్ లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, రిజిస్ట్రేషన్స్ చెయ్యడం జరిగిందని తెలిపారు. మే 21 నుంచి రిజిస్ట్రేషన్ చేపట్టి 25 నుంచి యోగా సాధన కార్యక్రమం పై అవగాహన కల్పించినట్లు చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 4,500 వేదికల్లోయోగా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, గ్రామ పంచాయతీ లలో , ఘాట్ లలో, ముఖ్య కూడళ్లలో సచివాలయం పరిధిలో " 11వ ఐవైడి" నీ విజయవంతంగా చేపట్టినట్లు తెలిపారు. యోగా సాధన కార్యక్రమం కింద గురువులుగా నమోదు అయిన వారికి, మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలను జారీ చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని దేశ ప్రధాని నరేంద్ర మోదీ ని విశాఖపట్నానికి ఆహ్వానించి ఇంత పెద్ద ఎత్తున యోగా సాధన కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డీఆర్‌డిఏపిడిఎన్‌వివిఎస్ మూర్తి, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ(ఇంజనీరింగ్) ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, సీఎంఎం రామలక్ష్మి, ఈఈ మాధవి,మున్సిపల్అధికారులు,స్థానికప్రజాప్రతినిధులు అధికారులు, విద్యార్థులు, మాజీ సైనికులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా ప్రతిజ్ఞా చేయించిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**మొదటిపేజి తరువాయి**

నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరులు శాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సృష్టించే యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా యోగాంధ్ర కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. విశాఖపట్నం వేదికగా మూడు లక్షల మంది తో యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతినిత్యం యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయడం, అందులో ప్రజలను స్వచ్ఛందంగా భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. శ్రమదానం చేసే స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా గా మన రాష్ట్రాన్ని తీర్చి దిద్దుదామని పిలుపు ఇచ్చారు. స్వచ్ఛందంగా యోగా సాధన కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన వారికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతులు మీదుగా ధ్రువపత్రాలను అందచేసారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జీ ఎంపిడివో ఆర్మ్‌స్ట్రాంగ్. రూరల్ మండలం ప్రత్యేక అధికారి కే ఎన్.జ్యోతి , ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగ ప్రక్రియను ప్రతి ఒక్కరూ నిత్య జీవన సరళిగా మలచుకోవాలి

**మొదటిపేజి తరువాయి**

శారీరక,మానసిక ఆరోగ్యంతో మనిషి పరిపూర్ణ వికాసానికి దోహదం చేసే యోగ అనాదిగా భారతీయ జీవన శైలిలో అంతర్వాహినిగా ఉందని, ఈ విశిష్ట విజ్ఞాన ప్రయోజనాలను ప్రపంచ మానవాళి అందరూ పొందాలనే శ్రేయో భావనతో ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేసిన కృషి కారణంగా దశాబ్దకాలంగా ఏటా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందన్నారు. వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్న ఈ కార్యక్రమాల్లో ఎక్కడా ఏచిన్న అపశృతి చోటు చేసుకోలేదని, సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమాలను ఆయూష్, రెవెన్యూ, పోలీస్, పంచాయితీరాజ్, మున్సిపల్, మెప్మా, డిఆర్డిఏ తదితర శాఖలు నెల రోజులపాటు సమర్ధవంతంగా కార్యక్రమాలను నిర్వహించాయని కలెక్టర్ అభినందించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ యోగ విద్య భారతీయల విశిష్ట సంపదని, ఈ విద్యను ప్రపంచ దేశాలకు పంచి మన దేశం విశ్వగురువుగా నిలిచిందన్నారు. వ్యక్తి సర్వతో వికాసాని దోహదం చేసే యోగ సాధనకు ప్రత్యేక పరికరాలుగాని, స్థలంగాని అవసరం లేదని, ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో ఒక భాగంగా అలవరుచుకోవాలని కోరారు. ఎంఎల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ఆరోగ్య సమాజంతోనే దేశాభివృద్ధి సాధ్యమని, అందుకే ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగ పట్ల ప్రజలను చైతన్యపరస్తున్నారన్నారు. రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ప్రసంగిస్తూ దేహం, మనసు, మేధస్సులను సుదృఢం చేసే యోగాను అందరూ సాధన చేయాలని కోరారు.వేడుకల్లోలో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించిన యోగాచార్యులను, శిక్షకులను, ఆయూష్, తదితర శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ సత్కరించారు. కార్యక్రమంలో సుభానికేతన్ విద్యార్థులు, పీఠికాపుర యోగ విద్యాపీఠం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, యోగాచార్య రాఘవానంద ఆధ్వర్యంలో పంతంజలి యోగా ఇన్సిట్యూట్ విద్యార్థులు బిస్మిల్లాఖాన్ వాద్య సంగీతానికి అనుగుణంగా నిర్వహించిన యోగాసన ప్రదర్శన ఆహూతులను ఆకట్టుని అలరించాయి.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ డి.రవీంద్రనాథరెడ్డి, డిఆర్ఓ జె.వెంకట్రావు, ఆయుష్ విభాగ అధికారి డా. ఎంఎస్.ఆలీ, డిఎంహెచ్ఓ జె.నరశింహనాయక్, డ్వామా పిడి పి.వెంకట లక్ష్మి, మెప్మా పిడి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, యోగ సాధనాభిలాషులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో యోగ డే కార్యక్రమం

**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం గ్రామములో జూన్ 21వ తేదీ శనివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో యోగ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగ డే పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో హై స్కూల్ విద్యార్థులు, విద్యార్థిని లు మరియు ఉపాధ్యాయ సిబ్బంది, శివ చైతన్య స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది, ఉపాధి హామీ శ్రామికులు, ప్రజలు, సచివాలయ సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ శ్రీమతి బొలిశెట్టి రత్నమాల పట్టాభి రామారావు తదితరులు పాల్గొన్నారు. మల్లేశ్వరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఈ యోగాంధ్ర కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొనడం జరిగింది.

## యోగాంధ్రా కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో యోగా సాధన

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** యోగాంధ్రా కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి/ జేడి ఎల్ అప్పల కొండ ఆధ్వర్యంలో సిబ్బంది యోగా సాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. గత 31 రోజులుగా అనునిత్యం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మార్గదర్శకత్వంలో జిల్లా వ్యాప్తంగా అన్ని స్థాయిలోని అధికారులుతో సమన్వయం చేసుకునిఆడేటానుఎప్పటికప్పుడు యోగంద్రా పోర్టల్‌లో అప్లోడ్ చేస్తున్నారు.

## పెరవలి మండల వ్యాప్తంగా 189 సెంటర్లలో యోగాంధ్ర నిర్వహణ

**పెరవలి, మేజర్ న్యూస్ :** జూన్ 21వ తేదీ శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెరవలి మండలంలో 189 సెంటర్స్ లో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ఎంపీడీవో పద్మజ మేజర్ న్యూస్ కు తెలియజేశారు.మండల హెడ్ క్వార్టర్ అయిన పెరవలి గవర్నమెంట్ హైస్కూల్లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పెరవలి ఎంపీపీ కార్చెర్ల సీతారామ ప్రసాద్, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం సునీల్ వినయ్, మండల అభివృద్ధి అధికారి కే ఉమా రాజ్యలక్ష్మి పద్మజ, పెరవలి సర్పంచ్ గంగోలు సీతమ్మ, పెరవలి ఎంపీటీసీ రాపాక ప్రమీల కుమారి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పెప్పర రవికుమార్, డిప్యూటీ ఎంపీడీఓ సిహెచ్‌వి రమణ, పంచాయతీ కార్యదర్శి అడపా లక్ష్మీనారాయణ, హై స్కూల్ హెచ్ఎం యు ఎల్ నాగేశ్వరి, కూటమి నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్రప్రదేశ్ వైపు పయనిద్దాం..

**మొదటిపేజి తరువాయి**

వెలువడే లెడ్ వంటి రసాయనాలు ప్రజలకుఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయన్నారు.ప్రజల్లోఈ–వ్యర్థాలపైఅవగాహన కల్పించాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిందని, తద్వారా ఈ–వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నెలా ఒక స్లోగన్‌తో ప్రజల్లోకి వెళ్ళడం జరుగుతోంది అని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లలో పాడైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇంట్లో ఉంచుకోవడంద్వారాలేదా విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో పారవేయడంవల్లవాయుకాలుష్యం పెరుగుతుం దని కలెక్టర్ అన్నారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత సమస్యను అరికట్టేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ–వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. కనుక ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగించే ప్రతిఒక్కరూ రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనే మూడు విషయాలను గుర్తుంచుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటడాన్ని ప్రతీపౌరుడు తన సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. మానవాళి మనుగడ పచ్చదనం పరిఢవిల్లితేనే సాధ్యమవుతుందన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. ప్రకృతిని ప్రేమించడం,ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో భారీ ఉష్ణోగ్రతలను నియంత్రించవచ్చని.. కనుక ప్రతిఒక్కరూ మొక్కలను సంరక్షించి జీవావరణాన్నికాపాడాలనికోరారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి.సీతారామమూర్తి, నగర అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ (ఇంజనీరింగ్) ఎం.సీహెచ్ కోటేశ్వరరావు, సీఎంఎంరామలక్ష్మి,మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానికులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో విజయవంతంగా 'యోగాంధ్ర'

**మొదటిపేజి తరువాయి**

చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెలరోజులపాటు మండల స్థాయిలో, పంచాయితీ స్థాయిలో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. యోగాకు ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందని ఆయన అన్నారు. ప్రతిరోజు ప్రతి వ్యక్తి 40 నిమిషాల పాటు యోగ చేస్తే మంచి ఆరోగ్యంగా ఉండవచ్చాన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో ఉదయం పూట యోగ చేసి ఆరోగ్యకరంగా ఉండి రానున్న తరాలకు యోగా గురించి అవగాహన కల్పించవచ్చునని ఆయన అన్నారు. విశాఖపట్నం భారత ప్రధాన మంత్రి యోగా కార్యక్రమానికి రానున్న సందర్భంగా ఏజెన్సీ ఏడు మండలాల నుండి కొంతమంది స్వచ్ఛందంగా వెళ్లడం జరిగిందని, అలాగే కొంతమందిని ఐ టీ డి ఏ పరిధిలో ప్రజలను పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. యోగ అనేది మానవ శరీరానికి ఉల్లాసం, ఉత్తేజం పెంపొందిస్తుందని, మానవ జీవితానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపిఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య,డిఎల్డివో కె.కోటేశ్వరరావు, సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి రామతులసి, గృహ నిర్మాణ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఎంపీడీవో ఆఫీస్ ఏవో పి.జయంతి, మండల వ్యవసాయ శాఖ అధికారి కింటూకూరి లక్ష్మణ్, డిప్యూటీ తాసిల్దారులు స్వామి, జిలానీ, రవీంద్రబాబు, డిప్యూటీఇంజనీర్లు పి.వెంకటరమణ, రామచంద్రరావు, రామచంద్రమూర్తి, ఐటీడీఏ మేనేజర్ రాజు, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, చక్రధర్ బాబు, ప్రధానోపాధ్యాయులు టి.రాజబాబు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తే ఉపేక్షించం

**మొదటిపేజి తరువాయి**

కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగన్ ఇకనైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపాలని, లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. వైసీపీకు ప్రజలు ఎప్పుడో సినిమా చూపించి, శుభం కార్డు వేశారని మంత్రి సుభాష్ అన్నారు.

# మహిళా హక్కులను చట్టాలను కాపాడుకుందాం




**చింతూరు,మేజర్‌న్యూస్** : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) చింతూరు మండల 4వ మహాసభ తుమ్మల గ్రామంలో అమరజీవి నారకొండ సోమమ్మా నగర్ అత్యంత ఉత్సాహంగా మహాసభ జరిగింది. మహాసభకి ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ. పద్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ మహాసభ కి అధ్యక్షత మల్లం సుబ్బమ్మ వహించారు. ఈ మహాసభను ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ. పద్మ మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా హక్కులను పటిష్టంగా అమలు చేస్తే మహిళలకు రక్షణ కలుగుతుంది అన్నారు. చిన్నపిల్లల నుండి ముసలి వాళ్ల వరకు దాడులు జరుగుతూనే ఉన్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా చట్టాలను సక్రమంగా అమలు చేస్తే ఈ దాడులు కూడా జరగవ ని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం రాకముందు అనేక హామీలు ఇచ్చి ఈరోజు మహిళలను చిన్నచూపు చూస్తుందని అన్నారు. మహిళలకి 1500 ఇస్తానన్న మాట. మర్చిపోయారని, ఉచిత బస్సు, తల్లికి వందనం, గత ప్రభుత్వం మీకు మోసం చేసింది అని ఈ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం 15000 ఇస్తానన్న మాట మరిచి 13000 రూపాయలు మాత్రమే అకౌంట్ లో వేయడం జరిగింది అన్నారు. ఇది చాలా దుర్మార్గమైన పరిస్థితి అని అన్నారు. మహాసభను ఉద్దేశించి సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ జులై 9న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మహిళలందరూ కూడా ఆ సమ్మెలో పాల్గొనాలి అని అన్నారు. మూడోసారి దేశంలో అధికారంలో వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఈరోజు మహిళా హక్కులను చట్టాలను రక్షించకుండా వ్యవహరిస్తుందని అన్నారు. గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేసే దాంట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి వీడాలి జీవో నెంబర్ త్రీ ని చట్టబద్ధత కల్పించాలి. గిరిజన చట్టాలను కాపాడాలి అని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు సరైన బడ్జెట్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నాయి అని ఉపాధి హామీ కూలీలకు మోసం చేస్తే మాత్రం ప్రభుత్వాలు మీద పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా చింతూరు మండల నాలుగో మహాసభ తుమ్మల గ్రామం జరిగింది. ఈ మహాసభలో నూతన కమిటీ 15 మందిని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా నూతన అధ్యక్షులుగా మడివి. శ్రీదేవి, నూతన కార్యదర్శిగా బట్ట రాములమ్మ, కోశాధికారిగా ముర్రం రంగమ్మ, సహాయ కార్యదర్శులుగా మల్లం సుబ్బమ్మ, పట్రా నాగమణి, సహాయ ఉపాధ్యక్షులుగా సోడి చిన్నమ్మ, కూర శాంతమ్మ, వీరితోపాటు తొమ్మిది మందిని కమిటీలో తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘనాయకులు. మహిళ నాయకులు ఎంపీటీసీ ముర్రంలక్ష్మి, సోడి కమల తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియుకె ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం




**కాకినాడ, మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతీ నెలా 3వశనివారం నిర్వహిస్తున్న 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం జెఎన్‌టియుకె ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డా. జి. శ్యామ్‌కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యవక్తగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. కె. వి. ఎస్. జి. మురళీకృష్ణ విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా శనివారం ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో "బీట్ ద హీట్" థీమ్‌తో నిర్వహించిన ఈకార్యక్రమంలో డా. మురళీకృష్ణ విద్యార్థులకు అధిక ఉష్ణం (వేడి)నుండి బయటపడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అధిక ఉష్ణోగ్రతల బారిన పడకుండా మరియు వడదెబ్బ తగలకుండా సురక్షితంగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులను ఆయన వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా మరియు పచ్చదనంగా ఉంచడం, వ్యర్థాలను కాల్చకుండా ఉండటం ద్వారా భూతాపం తగ్గడంతో పాటు మొక్కలను నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడంతో పాటు సమాజానికి సేవ చేసినట్లవుతుందన్నారు. కార్యక్రమంలో జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ. సి. ఎస్. ఆర్. కె. ప్రసాద్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి. రవీంద్రనాథ్, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, మాజీ ఉపకులపతులు, జెఎన్‌టియుకె మరియు యుసిఇకె ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, ఫిజికల్ ఎడ్యుకేషన్ స్టాఫ్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేధాశక్తి, ఆత్మశక్తిల కలయిక యోగా- డా. అడ్డాల




**కాకినాడ,మేజర్‌న్యూస్** : కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన రాజరాజేశ్వరి ఐటిఐ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. డా. అడ్డాల విద్యార్థులందరితో యోగాసనాలు, ప్రాణాయామం చేయించారు. డా. అడ్డాల మాట్లాడుతూ యోగ అంటే మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తిల కలయిక అని, యోగాతో ప్రశాంతత లభించడమే కాక మానసిక ఆరోగ్యమూ మెరుగవుతుందని, యోగాసనాలవల్ల శరీర అవయవాలకు, మనసుకు మధ్య సమన్వయం మెరుగై ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు రోజూ యోగా చేస్తే జ్ఞాపకశక్తి మెరుగై మెదడు చురుగ్గా పని చేస్తుందని, యోగాసనాలవల్లరక్తప్రసరణ మెరుగవుతుందని, శారీరకపరమైన సాధనలతో కండరాలు దృఢంగా తయారవుతాయని, మన ప్రవర్తనలో మార్పు వస్తుందని, చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా కాపాడుతుందని, సాధకునికి స్వీయ క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. ప్రాణాయామము అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం మరియు శ్వాసను పీల్చే శక్తిని పెంచడం అని, ప్రాణాయామము అనేకయోగాసనాలు వేయటంలో దోహదపడుతుందని, ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామము, యోగాసనాలు శరీరము మనస్సుకు స్వచ్ఛతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయని. ప్రాణాయామము యొక్క మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుందని తెలిపారు. మన భారత దేశ ప్రాచీన చరిత్ర కలిగిన యోగ ని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింపచేసిన ఘనత మన ప్రధాని మోడీదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడఐడిఎసభ్యులు డా. శ్రీవల్లి, డా. చైతన్య, డా. నాగేంద్ర, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, బాలగణేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్** : పంట కాలువల్లో పూడికలు తీయకపోవడం వలన తుప్పలు పెరిగి మూసుకుపోవడంతో కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ రైతు బాంధవుడుగా పూడికలు తీయిస్తూ కాలువ శివారు ఆయకట్టు రైతులకు కూడా నీరు అందించి రైతులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. కాకినాడ గ్రామీణ శాసనసభ్యుడిగా ఎమ్మెల్యే నానాజీ ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తి అయిన శుభ సందర్భంగా జీ. కన్వెన్షన్ హాలులో ఎమ్మెల్యే నానాజీని అడబాల ప్రభృతులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో కూటమి నాయకుల అందరినీ సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఆయన పనిచేస్తున్నారన్నారు. ప్రజల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించి పరిష్కరించడం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకంతో నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. గ్రామ పంచాయతీలకు స్టాంపు డ్యూటీ నిధులు విడుదల కాని విషయాన్ని శాసనసభలో ప్రస్తావించడంతో నిధులు విడుదలై పెద్ద ఎత్తునఅభివృద్ధి పనులు జరుగుతున్నాయ న్నారు. నియోజకవర్గ పరిధిలో తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయించడంతో గ్రామాలలో పెద్ద ఎత్తున ట్యాంకుల నిర్మాణంతోపాటు పైపులైను ఏర్పాటు జరుగుతున్నాయి అని అన్నారు. ఈ ఏడాదిలో పెద్ద ఎత్తున సిసి రోడ్లు, డ్రైన్లు, పార్కులు నిర్మాణం జరిగిందనిఅడబాలతెలిపారు. నిమ్మకాయల వెంకటేశ్వర రావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, రాజా, సుబ్రమణ్యం తదితరులు ఎమ్మెల్యేని కలిసి అభినందించిన వారిలో ఉన్నారు.

# వృద్ధులు, దివ్యాంగులకు ఐదు రోజుల ముందే రేషన్ పంపిణి

**– తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో 65 ఏళ్ళ పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఐదు రోజుల ముందే ఇళ్ళ దగ్గరకు వచ్చి రేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, తహశీల్దార్ వెంకటలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ జూలై నెలలో ఇవ్వవలసిన రేషన్ జూన్ 26వ తేది నుంచి రేషన్ డీలర్ల ద్వారా పట్టణ, మండల పరిధిలోని వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి ఏర్పాట్లు చేసినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత - ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్** : ఒత్తిడిని జయించేందుకు సాంప్రదాయ యోగాను మించిన సాధనం మరొకటి లేదని, ఆర్డీఓ కె. శ్రీరమణి తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పెద్దాపురం ఆర్డీఓకార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె. శ్రీరమణి, తహశీల్దార్ వెంకటలక్ష్మీ, కార్యాలయ సిబ్బంది, అధికారులు, ఉద్యోగులు, పాల్గొని యోగాసనాలు సాధనచేశారు.

ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ ప్రతీరోజుయోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంసాధ్యపడుతుందనిఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, యోగాశిక్షకులు, వివిధ శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# 20 సంవత్సరాలుగా మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వం





**– బుల్లబ్బాయి రెడ్డి కాలనీ ప్రజల దుస్థితిపై రంబాల సతీష్**

**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్** : భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్, తురంగి పంచాయతీ, బుల్లబ్బాయి రెడ్డి కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆ కాలనీ ప్రజలు పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలు పైగా కాలనీకి ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుల్లబ్బాయి రెడ్డి కాలనీ సమస్యల వలయంగా ఉందని ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు తమ సమస్యలను పరిష్కరించే దిశగా ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 20 సంవత్సరాలుగా ఇంటి పన్ను ఇవ్వడం లేదని, అడిగితే అధికారులు త్వరలో ఇస్తామని చెప్తున్నారు తప్ప నేటి వరకు ఇంటి పనులు లేవని, మౌలిక సదుపాయాలు కల్పించమంటే మీ కాలనీ నుండి ఎటువంటి ఆదాయం లేదని తిరిగి అధికారులు చెప్తున్నారు అని తెలిపారు. దాదాపు కాలనీలో వెయ్యి మంది ఉంటున్నారని ఏ వీధికి డ్రైనేజీ సౌకర్యం లేదని ఇంటి ముందు ఇంకెడి గుంటల్లో రోజు మురికి నీరును తోడుకుంటూ బకెట్లతో కిలోమీటర్ దూరం నడుచుకుంటూ మురికి నీరు పారబోస్తున్నామని మహిళలు ఆవేదన చెందారు. డ్రైనేజీ లేక వర్షం వస్తే సీసీ రోడ్లు మోకాళ్ళ లోతు నీరు నిలువ ఉంటుందని, ఆ సందర్భంగా పిల్లలు వృద్దులు పెద్దలు విష జ్వరాలతో బాధపడవలసి వస్తుందని తెలియజేశారు. బుల్లబ్బాయి రెడ్డి కాలనీకి హైవేకు అనుసంధానంగా ఉన్న రహదారి ముళ్ళ కంపలతో గుంతల కంకర రోడ్డుతో వీధిలైట్లు లేక భయానకంగా తయారైందని, అక్కడి ప్రజలు ఆవేదన చెందారు, అర్ధరాత్రి ఆ దారి గుండా కాలనీలోకి వెళ్లాలంటే అదును కాశి కొందరు దోపిడీ దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆ ప్రాంతాల్లో గంజాయి తీసుకుంటున్నారని ముఖ్యంగా మహిళలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని కాలనీవాసులు తెలియజేశారు. కాలనీ పార్కు చెత్తతో మురికితో నిండిపోయిందన్నారు. గత ఆరు నెలల నుండి కుళాయిల్లో మురికి నీరు వస్తుందని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని, వాటర్ ట్యాంకులు పంపమంటే పంపడం లేదని తెలిపారు. పై సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తక్షణమే బుల్లబ్బాయి రెడ్డి కాలనీ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ కార్యదర్శి శివకోటి రాజు, జిల్లా కమిటీ సభ్యురాలు వడ్లమూరి మంగ, కుమారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఎన్నో మానసిక ఆరోగ్య ప్రయోజనాలు



**– టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి ముువ్వా శ్రీనివాస్**

**ఎటపాక, మేజర్ న్యూస్** : యోగ సాధనతో ఎన్నో ఆరోగ్య మానసిక ప్రయోజనాలు ఉన్నాయని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముువ్వ శ్రీనివాస్, ఎటపాక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం కేంద్రం లో గల వైటిసి ప్రాంగణంలో యోగ సాధన చేయించారు. ఈ సందర్భంగా ముువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధన చేస్తే మానసికంగా ఆరోగ్యంగా ఎంతో ఉత్తేజంగా ఉంటామని ఆయన తెలిపారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని,ఎంతో ఆరోగ్య ఆధ్యాత్మిక ప్రయోజనాలను చేకూరుస్తుందని,శ్వాస వ్యాయామాలతో కూడుకొని మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళనను,తగ్గించి నిరాశ నిస్పృహల నుండి బయటికి తీసుకువస్తుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎటపాక ఈవోపీఆర్టి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, సెక్రెటరీ పద్మావతి, బిజెపి యువమోర్చా నాయకులు మూడే సతీష్ నాయక్, సచివాలయం సిబ్బంది, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది, కస్తూర్బా విద్యార్థినిలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు





**కాకినాడ,మేజర్‌న్యూస్** : జెఎన్‌టియుకెలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ది.21.06.2025 శనివారం ఉదయం జెఎన్‌టియుకె పరిపాలనా భవనం ఎదురుగా నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ డా. జి.శ్యామ్‌కుమార్ అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ యోగా సాధన ద్వారా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. నిత్యం సంతోషంగా ఉండాలంటే ముందు ఆరోగ్యం ఉండాలని, ఆరోగ్యంగా ఉండాలంటే యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించి సంతోషంగా జీవించవచ్చునన్నారు. విద్యార్థి దశ నుండి ప్రతీ ఒక్కరు యోగా సాధన చేయాలన్నారు. విద్యార్థులకు ముఖ్యంగా ఇటువంటి కార్యక్రమాల వలన ఎన్నో ఉపయోగాలు కలుగుతాయన్నారు. అనంతరం ఉపకులపతి, అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో యోగా శిక్షకురాలు డా. సిహెచ్.సుధాదేవి వివిధ యోగా ఆసనాలు వేయించి వాటి యొక్క ఆవశ్యకతను వివరించారు. తదుపరి యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన యోగా ప్రదర్శన, యోగా థీమ్ సాంగ్ పోటీలు, రంగోలి మరియు చిత్రలేఖన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ గారి చేతుల మీదుగా చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, మాజీ ఉపకులపతులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఫిజికల్ ఎడ్యుకేషన్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఒత్తిడి దూరం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : నిత్య జీవితంలో కొంత సమయం యోగాకు కేటాయిస్తే ఒత్తిడిలకు దూరంగా ఉండవచ్చు అని మండల ప్రత్యేక అధికారి రామారావు, ఎంపీడీవో వెంకట్ రామన్, తాసిల్దార్ రాజేశ్వరరావు లు అన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కళాశాల వివిధ పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించారు. యోగ వల్ల ప్రయోజనాలు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సూర్య నమస్కారాలు, ప్రాణాయామం వంటి ఆసనాలు ప్రదర్శించి విశేషంగా ఆకట్టుకున్నారు. మహర్షి విద్యానికేతన్ వద్ద డైరెక్టర్ యాన్వి రామరాజు ఆధ్వర్యంలో జరిగిన యోగ దినోత్సవం అలరించింది. అలాగే మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో కస్పాండెంట్ సెక్రెటరీ పిఎస్ రాజు నేతృత్వంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే 17 గ్రామాల్లో యోగా దినోత్సవ వేడుకల్లో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**– మండల టిడిపి అధ్యక్షులు రామకృష్ణంరాజు**



**ఆత్రేయపురం,మేజర్ న్యూస్** : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు అన్నారు. ఆయన శనివారం మండలంలోని తాడిపూడి గ్రామంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ఆరోగ్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వివిధ సంస్కరణలు ప్రవేశపెట్టి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల ఉపాధ్యాయులకు పదోన్మత్తులు బదిలీలు చేపట్టారన్నారు. అవసరమైన విద్యా సామాగ్రి విద్యార్థులకు అందిస్తూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. ఇటీవల తల్లి దీవెన పథకం ద్వారా వారి ఖాతాల్లో సొమ్ములు జమచేసి తల్లితండ్రులకు భారం తగ్గించారన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీల్లో దశలవారీగా పరిష్కారాలు చూపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్య భద్రత

**– బాచినేని శ్రీకాంత్, కానీతి మధు**



**ఎటపాక,మేజర్‌న్యూస్** : నిత్య జీవితంలో మానవునికి యోగ అవసరమని, ఆధునిక జీవన శైలిలో ఒత్తిడులను ఎదుర్కొని ఆరోగ్యాని కాపాడుకునేందుకు యోగ కీలకమని ఐటీడీపి ఇంచార్జి బాచినేని శ్రీకాంత్, ఎస్టీసెల్ అధ్యక్షులు కానీతి మధు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర 2025 రికార్డ్ సృష్టించింది. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా విశాఖ వేదికగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ఐటీడీపి ఇంచార్జి బాచినేని శ్రీకాంత్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కానీతి మధు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ నగరంలో రామకృష్ణ బీచ్ నుండి భీమిలి వరకు లక్షల మంది ఒకే మార్గంలో యోగసనాలు వేసి రికార్డ్ సృష్టించారు అని, యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డ్ సాధించిందన్నారు. ఆరోగ్యమే నిజమైన సంపద అని, యువత వారి బంగారు భవిష్యత్తును మాదకద్రవ్యాల వలన నాశనం చేసుకోవద్దు అని, యోగ అనే సంపదను ప్రతి ఒక్కరు అనుసరించాలి అని వారు తెలిపారు.

# సుసంపన్న ఆరోగ్యానికి బాటలు వేసే యోగా





**అమలాపురం, మేజర్‌న్యూస్** : శ్వాసపై ధ్యాసతో సుసంపన్న ఆరోగ్యానికి బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో ముఖ్య మంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్య క్రమాలను విజయవంతంగా నిర్వహించారని స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ పేర్కొన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలలో భాగంగా ఆయన కిమ్స్ కళాశాల నందు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కామన్ ప్రోటోకాల్ యోగాసనాలు వేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

రోజువారీగా ఒక్కొక్క ఇతివృత్తంతో యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా నిర్వహించారన్నారు. యావత్ ప్రపంచానికే యోగా నేర్పిన విశ్వ గురువు భారతదేశమన్నారు. మానవాళికి మానసిక శారీరక సౌభాగ్యాన్ని ప్రసాదించే శక్తివంతమైన దివ్య ఔషధం యోగా అన్నారు. వాడపల్లి, దాక్షారామం, అంతర్వేది దేవాలయాలలోని అంతర్వేది బీచ్ ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించడం జరిగిందని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా కృషి జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లా డుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ విభాగం ద్వారా నెలరోజుల పాటు చైతన్య కార్యక్రమాలు ప్రజలు ఆచరించేలా వివిధ రకాలుగా నిర్వహించిందన్నారు. యోగానుప్రతి వర్గానికి చేరువచేయడంలో సమష్టి భాగస్వామ్యంతోఅందరం కలిసి యోగాంధ్రను విజయ వంతం చేశారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి ప్రసంగిస్తూ యోగా డేను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా యోగా గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించి అన్ని వర్గాల ప్రజలు జీవితంలో యోగా అంతర్భాగం చేసుకోవాలన్నారు. 9వ తరగతి చదువుతున్న పిల్లలకి పాఠ్యాంశాల్లో యోగాను అంతర్భాగం చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. సాంస్కృతిక వారస త్వ సంపద అయిన యోగ సాధనను ప్రపంచానికిచాటి చెప్పడంలో ప్రధానిసఫలీకృతులు అయ్యారన్నారు.తొలుత యోగాసనాలు వేయించి యోగ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు.యోగా మాసఉత్సవాలు దిగ్విజయంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ధన్యవాదాలు తెలి పారు.ఈ కార్యక్రమంలో చైతన్య వైద్య కళాశాల ఫౌండర్ చైతన్య రాజు, మెట్ల రమణబాబు డిఆర్ఓ రాజకుమారి ఏవో కాశీ విశ్వేశ్వరరావు, డిఎం అండ్ హెచ్ఓ దుర్గారావు, డీఈవో సలీంభాష,డ్వామా పిడి మధుసూదన్, యోగ మాస్టర్ వెంకటేశ్వరరావు, ఆయుష్ వైద్య అధికారిని డాక్టర్ విజయ్ కుమారి, జిల్లాస్థాయి అధికారులు, మెడికల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయ భూములు వేలం



**పెరవలి, మేజర్‌న్యూస్** : కాకరపర్రు గ్రామంలో వేంచేసిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూముల కౌలు వేలం పాటలు జూన్ 21వ తేదీ శనివారం నిర్వహించారు.సుమారు నాలుగున్నర ఎకరాల వ్యవసాయ భూమి వేలం నిర్వహించారు.గతంలో ఒక లక్ష 44 వేల రూపాయలు ఉండగా ప్రస్తుతం ఒక లక్ష 55 వేల రూపాయలకు వేలం పాడుకున్నారు దీంతో గతం కంటే 11 వేల రూపాయలు ఎక్కువ ఆదాయం సమకూరింది. జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఈ సుబ్బారావు ఆదేశాల మేరకు నిర్వహించిన వేలం కార్యక్రమంలో ఈవో మహేశ్వరరావు,ఆలయ మేనేజింగ్ ట్రస్ట్ సుబ్రహ్మణ్య వర్మ గ్రామ ప్రముఖులు చిట్టూరి శేషగిరి,సంగీత జయరాజు,పి.మధు,చర్ల శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**-విద్యార్థుల లక్ష్యసాధనకు యోగ సాధనే మార్గము**

**-యోగా గురువు, ఎం లక్ష్మణ కుమార్**



**కాకినాడ,మేజర్‌న్యూస్** : స్థానిక ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్.నాయుడు మాట్లాడుతూ మానసిక, శారీరక,దృష్టి సామర్థ్యాన్ని పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధన మరొకటి లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దినోత్సవాన్ని అత్యద్భుతంగా నిర్వహిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా యోగా గురువులను డాక్టర్ నాయుడు సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగ గురువులు ఎం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల లక్ష్యసాధనకు యోగ సాధనే సరైన మార్గమని పిలుపునిచ్చారు. ఓంకారంతో యోగా కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులచే ఏకాగ్రతకు సంబంధించిన యోగాసనాలు వేయించారు. సూర్య నమస్కారాలను ప్రాణాయామా విద్యార్థులతో చేయించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన యోగ గురువు ఎం జగదాంబ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి యోగ తన దినచర్యలో భాగం కావాలని, జంక్ ఫుడ్‌కి దూరంగా ఉంటూ, సరైన జీవన మార్గం ఎంచుకోవాలని,యోగా చేయడం వలన రోగాలను దూరం చేయవచ్చని తెలిపారు. అష్టాంగ యోగ మార్గాలను వివరించి, సూర్య నమస్కారాలు, ధ్యానము,యోగ క్రియల వలన కలిగే ప్రయోజనాలను తెలిపారు.

కార్యక్రమానికి విశిష్ట అతిథిగా చేసిన పబ్బినీడి ఈశ్వరరావు మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్యం కోసం యోగా చేయాలని, ఒకప్రతివ్యక్తి జీవితంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించి, యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ మూర్తి, ఎన్ఎస్ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ఆఫీసర్, యోగా శిక్షకులు టి.తేజేశ్వరరావు, సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ శ్రీకళ్యాణ్, శ్రీలక్ష్మి మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవం

**-పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు ప్రజలు**




**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్** : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పిలుపు మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గ్రామ పాఠశాలల్లో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించా రు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పలుప్రైవేటు పాఠశాలలలో యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ఎంపీపీ గొల్లపల్లిబుజ్జి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలయందు యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఏలేశ్వరం బాలయోగి గురుకుల పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమం గురుకులం విద్యార్థులతో ప్రత్యేక యోగాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థినులచే పలు రకాల యోగాసనాలు వేయిస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు.తూర్పు లక్ష్మీపురం ప్రభుత్వ పాఠశాలలో మండల అభివృద్ధి అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో యోగ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో ఆరోగ్యంగా ఉండేందుకు యోగా ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితాలలో భాగంగా చేసుకోవాలని పలువురు సూచించారు.

# లోవరాజుకు ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆర్థిక సహాయం



**రావులపాలెం,మేజర్‌న్యూస్** : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జర్నలిస్ట్ ఆకుల లొవరాజుని రావులపాలెం టౌన్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని లోవరాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి రావులపాలెం టౌన్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తరపున 16,500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ పంపన సతీష్, జనసేన యువనాయకులు అంబటి కిషోర్, కుసుమే సురేష్, మట్టపర్తి మణికంఠ, కడలి నరసింహ,పాటి సాయికృష్ణ, శీలం నాని, మానే తిరుపతి గౌడ్, గంధం వెంకటేష్, దొంగ సందీప్, అప్పారీ సతీష్ మరియు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్**:గ్లోబల్ అల్యూమినియం హైదరాబాద్‌కు చెందిన సంస్థ పెద్దాపురం మండలంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు పూల్ క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహించిది. ఈ ప్రాంగణ ఎంపికకు వివిధ కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా కిట్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఈ ప్రాంగణ ఎంపికకు ఎంపికయ్యారు.ఈసందర్భంగా ఛైర్మన్ బేతినీడి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇలాంటి ప్రాంగణ ఎంపికలను, విద్యార్థులు ఇటువంటిఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఛైర్మన్ శ్రీనివాసరావు అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి, ఇఓ జెన్నిబాబు, డైరెక్టర్ బేతినీడి సృజన్,ఏఓ పెదకాపు,ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె.శివలుపాల్గొని విద్యార్థులను అభినందించినవారిలో ఉన్నారు.

# సరస్వతి ఘాట్ మరియు గౌతమి ఘాట్ నందు యోగ సాధన కార్యక్రమం నిర్వహణ



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** శనివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం ముగింపు రోజు 21వ తేదీ సరస్వతి ఘాట్ మరియు గౌతమి ఘాట్ నందు సోషల్ వెల్ఫేర్, ఆయుష్,ఏపీ టూరిజం మున్సిపల్, డాక్టర్స్ సంయుక్త ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లాయోగ సాధన కార్యక్రమం నిర్వహించడంజరిగిందని జిల్లాటూరిజంశాఖ అధికారి తెలియ జేశారు. ఈసందర్భంగా జిల్లా టూరిజం శాఖ అధికారి పి.వెంకటాచలం మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని మే 21 నుంచి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న యోగేంద్ర మాస ఉత్సవాల చివరి రోజు అన్ని శాఖల సమన్వయంతో నిర్వహించడం చాలా విశేషమని ఆయన అన్నారు. యోగ సాధన ఈరోజుతో ముగిసిన ముగిసినట్లు భావించక రేపటి నుంచి క్రమం తప్పకుండా ప్రతిరోజు యాబసాధనకు హాజరు కావలసిందిగా ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.మానవ దైనందిక జీవితంలో ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు,సాధారణ జీవనం గడిపే ప్రతిప్రతివ్యక్తి జీవితంలో మానసిక ఒత్తిడికి గురికావాల్సి వస్తుందని, దానిని అధిగమించేందుకు ఏకైక మార్గం యోగ సాధన ఒకటేనని ఆయన ఈసందర్భంగా తెలియజేశారు. జిల్లా యంత్రాంగం నగర పరిధిలో ఏర్పాటు చేసిన యోగ సాధన ప్రదేశాలను యధావిధిగా కొనసాగించు కోవాలని ప్రజలు స్వచ్ఛందంగా యోగ సాధన కార్యక్రమంలో పాలుపంచు కోవాలని ఆయన తెలియజేశారు. మనసు, శరీరం,బుద్ధిపై ఏకాగ్రత సాధించాలంటే అది ఒకయోగసాధనవలనే సాధ్యపడుతుందని ఆయన తెలియజేశారు. విశాఖపట్నం నందు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ఈరోజు రాజమహేంద్ర వరం జిల్లా నుంచి విరివిగా యోగసాధనలో శిక్షణ పొందిన వారు పాల్గొన్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈనెల రోజుల మాస ఉత్సవాల కార్యక్రమాన్నిప్రతిఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతానికి కారకులైనందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. యోగ ఒక సులభ ప్రక్రియ ఒకసారిశిక్షణ పొందిన తరువాత ఎవరికి వారే ఇంటివద్దనైనా యోగ సాధన చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. యోగాసనాలలో ముఖ్యమైనది సూర్య నమస్కారం ఇది చాలా ప్రశస్తమైనది. ఆసనం అనేది శరీర భంగిమ, వాస్తవానికి మరియు ఇప్పటికీ కూర్చున్న ధ్యాన భంగిమకు సాధారణ పదం, మరియు తరువాత హఠాయోగా మరియు ఆధునిక యోగాలో వ్యాయామంగా,ఏరకమైన భంగిమకైనా,ఆనుకోవడం, నిలబడడం, విలోమం చేయడం, మెలితిప్పడం మరియు బ్యాలెన్సింగ్ భంగిమలను జోడించడం ప్రక్రియలు ఉంటాయని ఆయన అన్నారు.నగరంలో మరో 12 ప్రముఖ ప్రాంతాల్లో, నగరంలోని వార్డు సచివాలయాల పరిధిలో, జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో,ముఖ్యకూడళ్లలో కూడా యోగా సాధన కార్యక్రమం పెద్ద ఎత్తున ప్రజల భాగస్వామ్యం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హోమియోపతి మెడికల్ కాలేజీ సిబ్బంది, ఆయుష్, టూరిజం, సోషల్ వెల్ఫేర్‌శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కానూరు హైస్కూల్లో యోగాంధ్ర కార్యక్రమం



**పెరవలి,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కానూరు జిల్లా పరిషత్ పాఠశాల నందు జూన్ 21వ తేదీ శనివారం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఉన్నారు, పాఠశాల ఆవరణలో భారీ స్క్రీన్ ఏర్పాటు చేసి మన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని లైవ్ ప్రసారం చేస్తూ తదనుగుణంగా ఆసనాలు వేస్తూ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బావన మధు పూర్ణ చందు, మండల విద్యాశాఖ అధికారి షేక్‌నూర్జహాన్, ప్రధానోపాధ్యాయురాలు దమయంతి, పంచాయతీ కార్యదర్శికె.రాంబాబు,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు,కూటమి నాయకులు,అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, ఉపాధి కూలీలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాంధ్ర దిశగా ఆంధ్రప్రదేశ్ అడుగులు

### -ఎంపీడీవో రామకృష్ణారెడ్డి



**అనపర్తి, మేజర్‌న్యూస్ :** మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యోగాంధ్ర దిశగా అడుగులు వేస్తుందని ఎంపీడీవో రామకృష్ణారెడ్డి అన్నారు. యోగాంధ్ర దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి గ్రామంలో నిర్వహించిన యోగా కార్యక్రమమును ఎంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర దిశగా వెళుతున్న మన రాష్ట్రం యోగాంధ్రగా కూడా అడుగులు వేస్తుందని అన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిరక్షణలో, ఉన్నతాధికారి ఆదేశాలతో అనపర్తి గ్రామంలో పంచాయతీ ఆఫీస్ నుండి దేవి చౌక్ వరకు నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమము ప్రజల్లో విశేష స్పందన లభించిందని, సుమారు 2000కు పైగా ప్రజలు ఈ యోగ కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగా సాధన చేసి పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందాలని ఆయన అన్నారు. యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఓ భాగం చేసుకోవాలని అనపర్తి ఎంపీడీవో రామకృష్ణారెడ్డి అన్నారు. యోగ మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగ సాధన అలవర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనపర్తి నియోజకవర్గంలోని గ్రామ సచివాలయాల పరిధిలో ఘనంగా యోగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. యోగ దినోత్సవ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, యోగా సాధనలో పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత: నోడల్ అధికారి మదర్సా అలీ షేక్

### -నగరపాలక సంస్థ కార్యాలయంలో యోగాంధ్ర వేడుకలు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఒత్తిడిని జయించేందుకు సంప్రదాయ యోగాను మించిన సాధనం మరొకటి లేదని నోడల్ అధికారి మదర్సా అలీ షేక్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు పాల్గొని యోగాసనాలు సాధన చేశారు. వేదిక వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్సీడీ స్క్రీన్ ద్వారా విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని తిలకించారు. మనిషి దైనందిన జీవితంలో యోగా భాగం కావాలని నోడల్ అధికారి పేర్కొన్నారు.యోగాతోమానసిక ప్రశాంతత లభిస్తుం దని.. ప్రతిరోజూ యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందన్నారు.

బీపీ, షుగర్, నొప్పులు వంటి రుగ్మతలను అదుపు చేయవచ్చన్నా రు. అనంతరం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్రలో భాగంగా 'యోగా డే'ను పురస్కరించుకుని యోగాంధ్ర అభివృద్ధి కోసం ప్రతిరోజు సమయం కేటాయిస్తామ ని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరక్టర్(అమృత్) పి.రామారావు, ఆర్ఎంసి మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, రెవెన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి ఔషధం యోగా - ఎంపిడిఓ శ్రీలలిత



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని పెద్దాపురం మండలంలో 23 గ్రామ పంచాయతీలు, సచివాలయాల పరిధిలోని గుర్తించిన ప్రదేశాల వద్ద శనివారం ఉదయం యోగా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపిడిఓ డి.శ్రీలలిత మండలంలోని వడ్లమూరు, గోరింట, దివిలి, చంద్రమాంపల్లి గ్రామాలలో జరుగుతున్న యోగా దినోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ఔషధంగా యోగా ఉపయోగపడుతుందని, ప్రతీరోజు యోగా చేయడం వలన పరిపూర్ణ ఆరోగ్యం, మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

### – వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణా ధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,94,280/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.78,714/–లు, కేశఖండన ద్వారా రూ.8,080/–, తులాభారం ద్వారా రూ.550/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.27,585/– మొత్తం రూ.3,09,200/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.

వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలోపాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం,దేవదాయశాఖ ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకుదేవస్థాన కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఉదయం యోగాంధ్ర కార్యక్రమం దేవస్థానంనందునిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, వేదపండితులు, భక్తులు, పాల్గొన్నారు.

## పెద్దాపురంలో యోగా దినోత్సవ వేడుకలు



**పెద్దాపురం,మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో ఇన్‌చార్జి మున్సిపల్ కమీషనర్ డిఇ ప్రకాశరావు ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి పర్యవేక్షణలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారంఉదయంస్థానిక మున్సిపల్ సెంటర్‌లో నిర్వహించారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పట్టణ పరిధిలో గల 14 సచివాలయాల పరిధిలో ఆయా సచివాలయా లఅడ్మిన్‌లఆధ్వర్యంలోయోగాదినోత్సవవేడుకలు నిర్వహించారు.

# 'ఆదిత్య'లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు





**- విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు యోగ మార్గమే రాజమార్గం**

**- యోగాచార్యులు చిట్టూరి**

**కాకినాడ, మేజర్ న్యూస్** : విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలంటే యోగ మార్గమే వారికి రాజమార్గమని ఆంధ్రప్రదేశ్ యోగ విద్య పీఠం రాష్ట్ర అధ్యక్షులు, యోగాచార్యులు చిట్టూరి చిట్టిబాబు పేర్కొన్నారు. స్థానిక శ్రీనగర్ ఆదిత్య జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో ఆదిత్య బాలుర మరియు బాలికల వసతి గృహ విద్యార్థులచే శనివారం ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది. ఈ వేడుకలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ యోగ విద్యపీఠం రాష్ట్ర అధ్యక్షులు యోగాచార్యులు చిట్టూరి చిట్టిబాబు, యోగ గురువులు కల్పన, ఐ.శ్రీనివాస్, ఎమ్.అర్జునరావుల బృందం కళాశాల విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిచే యోగ ప్రోటోకాల్ ను అభ్యాసం చేయించారు. యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, వాటి ప్రయోజనాలను వివరించారు. అనంతరం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సత్యనారాయణ రెడ్డి, సురేష్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణాయుతమైన జీవనానికి యోగాభ్యాసం బలాన్ని చేకూరుస్తుందని, ప్రతిరోజు యోగాభ్యాసానికి సమయాన్ని తప్పక కేటాయించాలని విద్యార్థులకు సూచించారు. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపాల్స్ సత్యనారాయణ రెడ్డి, సురేష్ బాబు లను, పాల్గొన్న అధ్యాపక సిబ్బందిని, విద్యార్థులను సిబ్బందిని, విద్యార్థులను ఆదిత్య విద్య సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రెటరీ ఎన్.కె.దీపక్ రెడ్డి అభినందించారు. ఈ దినోత్సవ వేడుకలలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో ఒత్తిడి, ఆందోళనల నుండి ఉపశమనం



**-నిత్యం ఉద్యోగ ఒత్తిడికి లోనయ్యే అధికారులకు యోగ ఎంతో అవసరం**

**-యోగా అనేది శరీరానికి కదలిక కాదు.. మనస్సుకు ప్రశాంతత.**

**-భారతీయ సంస్కృతిలో యోగ అంతర్భాగం**

**-తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జడ్జ్ గంధం సునీత,అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ**

**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్**:శనివారంఉదయం11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేసి, యోగా సాధన చేసినారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధంసునీత మాట్లాడుతూ...ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒక భూమి,ఒక ఆరోగ్యం" అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నామన్నారు. యోగామనగొప్పసాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమని, ఇది శరీరం మరియు మనస్సు మధ్య సంపూర్ణ సమతుల్యతనుసాధించడంలోసహాయ పడుతుందన్నారు. అంతేకాకుండా యోగా సమగ్రమైన, ప్రశాంతమైన మరియు సంతృప్తికరమైన జీవనశైలి వైపు మనకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు.

ఈసందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ... ముందుగా అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. యోగాద్వారా మానసిక,ఆరోగ్యలాభాలు చేకూరుతాయని, పోలీస్ డిపార్ట్మెంట్ అంటేనిత్యంపనిఒత్తిడితోఉండేదని, దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు యోగాను నిత్యం అలవాటు చేసుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలనిఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత,ఇతర జడ్జిలు,అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బీ.ఎం మురళీకృష్ణ , అడిషనల్ ఎస్పీ (ఏ.ఆర్)ఎల్.చెంచిరెడ్డి,డి.ఎస్.పి(ఏఆర్) రవికుమార్, ఇన్స్పెక్టర్ (ఎస్.బి)ఏ.శ్రీనివాసరావు జోనల్ డిఎస్పీలు,ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర జ్యుడీషియల్, పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రావులపాలెంలో ఘనంగా యోగా దినోత్సవం





**రావులపాలెం, మేజర్ న్యూస్** : ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని రావులపాలెం గ్రామపంచాయతీ, సిఆర్సి యోగ మిత్ర మండలి సంయుక్తంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది.పోతంశెట్టి రామిరెడ్డి పార్కు వద్ద శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, ఉద్యోగులతో పాటు వందలాదిమంది పాల్గొన్నారు.ఉదయం ఆరు గంటల నుండి యోగాసనాలు వేసారు. అలాగే ఈ యోగా విశిష్టతను ఆర్ఎస్ఎస్ జిల్లా జాయింట్ సెక్రటరీ,యోగా వక్త డి.రామ్మోహనరావు వివరించారు. ప్రభుత్వం రూపొందించిన పత్రంతో పంచాయతీ కార్యదర్శి ఎల్. దుర్గా ప్రసాద్ యోగాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన ఈ యోగా దినోత్సవం ప్రాముఖ్యతను ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు,మండల ప్రత్యేక అధికారి కాకి నాగేశ్వరరావులు వివరించారు. ఈ వేదికపై పలువురు చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,యోగా మిత్ర మండలి సభ్యులు గొలుగూరి మునిరెడ్డి, కుడుపూడి శ్రీనివాసరావు, విక్టరీ వెంకటరెడ్డి,గుత్తుల పట్టాభి రామారావు, నల్లమిల్లి వీర రాఘవరెడ్డి,గునిశెట్టి నాగేంద్రరావు, మోటూరు సూర్య ప్రకాష్ రావు, నందం సత్యనారాయణ, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, యోగ ఇన్చార్జ్ డాక్టర్ ఎస్కె హసీనా,పలు శాఖల ఉద్యోగులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నీరు మీరు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్కులోనే ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

ఇదిలా ఉండగా ఈ కార్యక్రమం అనంతరం సిఆర్సి యోగా మిత్ర మండలి వారు ఏర్పాటు చేసిన అమృత ఆహారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# యోగాతో మానసిక ప్రశాంతత - ఒమ్మి రఘురామ్

**-వివేకానంద విద్యా సంస్థల్లో ఘనంగా యోగా డే**



**జగ్గంపేట,మేజర్న్యూస్** : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు జగ్గంపేట వివేకానంద విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ యోగ అనేది మన శారీరిక మానసిక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని, మనిషి ప్రశాంతంగా బ్రతకడానికి,తన మీద తాను నియంత్రణ సాదించాడనికి,ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి యోగా ఉపయోగపడుతుందని అన్నారు.

మనిషికి శారీరక వ్యాయామం ఎంత అవసరమో మానసిక వ్యాయామం కూడా అంతే అవసరం కాబట్టి అందరూ యోగ సాధన చేసి ఆరోగ్యం పొందాలన్నారు, ఆరోగ్యంగా ఉంటేనే ఎవరైనా లక్ష్యాలు చేరుకోగలమని,ఈరోజు మన ప్రధాని నరేంద్రమోడీ గారు మన రాష్ట్రంలో విశాఖపట్నం లో ఈ యోగ సంబరాలలో పాల్గొనడం మనందరికీ ఆనందదాయకం మరియు గర్వకారణం అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీవిద్యార్థులు పలుయోగాసనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి



**రాజమహేంద్రవరం, మేజర్న్యూస్** : శనివారం విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో పాల్గొనీ, విజయవంతంగా ముగించుకొని విజయవాడకు వస్తున్న క్రమంలో రాజమండ్రి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కొద్దిసేపు బస చేశారు. స్థానిక ఆర్ అండ్బి గెస్ట్ హౌస్లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించిన ఆర్అండ్శాఖ జిల్లా ఉన్నతాధికారులు మంత్రినీ కలిసిన వారిలో ఆర్అండ్బి సూపరింటెండ్ ఇంజనీర్ జి.కాంత్, జిల్లా రోడ్లు భవనాలు అధికారి ఎస్బివి రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.అనంతరం తూర్పు గోదావరి జిల్లాలో జరుగుతున్న వివిధ రోడ్ల అభివృద్ధి పనులు, గుంతల రహిత రహదారుల మరమ్మత్తుల్లో సాధించిన పురోగతిపై,తదితర అంశాలపై ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా తమ జిల్లాకు విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఆర్అండ్బి గెస్ట్ హౌస్లో రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్లబుచ్చయ్యచౌదరి మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి-సంక్షేమపథకాలపైఇరువురు నేతలు చర్చించారు. గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

## కమిషనర్గా అదనపు బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ గా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అదనపు బాధ్యతలను స్వీకరించారు.

ఈ మేరకు స్థానిక కలెక్టరేట్ లో శనివారం చార్జ్ తీసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఎంసి అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

# నేను ఎవరిపైన కక్షపూరిత రాజకీయాలు చేయలేదు






- ఎమ్మెల్యేగా సంవత్సరకాల పాలన సంతృప్తినిచ్చింది
- పంతం నానాజీ
- మెగా రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షించిన పంతం సందీప్
- గణేష్ నాయుడు బహుకరించిన ఖడ్గంతో పంతం విజయదరహాసం

కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :కూటమిప్రభుత్వంలోరూరల్ శాసన సభ్యులుగాఎన్నికై సంవత్సరంకాలం పూర్తి చేసుకున్న రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ జి.కన్వెన్షన్‌లో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈమెగా రక్తదాన శిభిరానికి అతిధులుగా టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, రూరల్ టీడీపీ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ, సీనియర్ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, వి.వై.దాసు,పెంకే శ్రీనివాస్ బాబా,నూరుకుర్తి వెంకటేశ్వరరావు, మామిడాల వెంకటేష్, మేక లక్ష్మణ్, బోళ్ల కృష్ణ మోహన్ మరియు బీజేపీనాయకులు చిలుకూరి రాంకుమార్, రంభాల వెంకటేశ్వరావు, జనసేన మహిళ నాయకురాలు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ కదలి ఈశ్వరి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. కూటమిశ్రేణులు స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేసారు.మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నానాజీ తనయుడు పంతం సందీప్ పర్యవేక్షించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పంతం నానాజీ మాట్లాడుతూ సంవత్సర కాలం అభివృద్ధి ఐదు నిముషాల్లో చెప్పలేని సందర్భం అని. ఈ సంవత్సర కాల పాలనలో నేను ఎవరిపైనా కక్షపూరిత రాజకీయాలు చేయలేదు అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేశానని అన్నారు. కాకినాడ రూరల్‌లో కూటమి ప్రభుత్వంలో అనేక పనులు శ్రీకారం చుట్టి ఎంతోఅభివృధి చేశామన్నారు.గత ప్రభుత్వ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కె.పవన్ కళ్యాణ్ నాయకత్వంలోరాష్ట్రాన్నిగాడిలో పెడుతున్నా రన్నారు. ప్రభుత్వ అధికారులు సహాయసహకారాలతో రూరల్ నియోజకవర్గంలో పనులుశరవేగంగా జరుగుతునాయన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాల కాలంలో రూరల్ నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి పదంలో నడిపిస్తానని పంతం నానాజీ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నానాజీని కార్యకర్తలు గజమాలతో ఘనంగా సత్కరించి, కరప జనసేన నాయకుడు గణేష్ నాయుడు ఖడ్గాన్ని పంతం నానాజీకి బహుకరించారు. విజయ దరహాసంతో జన సైనికులకు అభినందనలు తెలిపారు. ఒక్కసారిగా కార్యకర్తల జై పంతం, జై జై పంతం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు కరెడ్ల గోవిందు, రాష్ట్ర నాయకులు తాటికాయలు వీరబాబు, జిల్లా నాయకులు సిరంగి శ్రీనివాస్,మల్లిపూడి ఈశ్వర్, గోపు రమణ, సంతోష్, తోటకూర సతీష్, సలాది నాగబాబు,తలాటందుర్గ,కూటమి పెద్దలు, నాయకులు, శ్రేణులు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాడపల్లి సన్నిధి భక్తజన పెన్నిధి

- భక్త జనంతో పులకించిన ఆలయం




ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా ప్రసిద్దిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం శనివారం భక్తులతో పులకించింది. శ్రీవారు దివ్య మనోహరంగా భక్తులకు దర్శనమిచ్చారు. రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. వేకువజామున 4 గంటలకు ప్రారంభమైన భక్తుల రద్దీ రాత్రి వరకు కొనసాగింది. ప్రత్యేక దర్శనాలు, టిక్కెట్లు, లడ్డు అమ్మకాలు తదితర వాటి ద్వారా రూ. 55లక్షలు సమకూరింది. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడిపారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం తదితర పూజా కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాదవితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సీఐ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్.రాము చూశారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో యోగాంధ్ర



కాకినాడ, మేజర్ న్యూస్ : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం వైద్య ఆరోగ్య శాఖ తరఫున జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె.వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని జెన్ యెన్ రోడ్, హ్యాపీ స్ట్రీట్ నందు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. పి.కోమల, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్రీవల్లి, డా. షమ్మి కుమార్, డా. హరిచంద్ర ప్రసాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పాల్గొన్న విశాఖపట్నంలో నిర్వహించే లైవ్ ప్రోగ్రాం ద్వార ఇక్కడ లెడ్ స్క్రీన్‌లు ఏర్పాటు చేసి యోగాంధ్ర కార్యక్రమాన్ని లైవ్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్, డిసిహెచ్‌ఎస్ డా. పద్మ , డివిల్‌టివో & ఎన్‌వీబిడిసిపి మరియు ఫైలేరియా & నర్సింగ్ విద్యార్థులు మరియు యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లు మరియు సిబ్బంది, ఆషా కార్యకర్తలు, జిల్లాలో ఎంఎల్‌హెచ్‌పి / సిహెచ్‌వోలు పాల్గొన్నారు. మరియు జిల్లా డిఎంహెచ్‌వో ఆఫీస్ సిబ్బంది, ఇతర సూపర్‌వైజర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో యోగాంధ్ర కార్యక్రమం



కాకినాడ, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద్ పార్కులో గల గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగా గురువు వై రమా పల్లవి ప్రతి మనిషి యోగా చేయడం ద్వారా మంచి శారీరక ఆరోగ్యం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు రమా పల్లవి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న వారితో అనేక యోగాసనములు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు,యోగా సభ్యులు టీ.మధులత, కే.విజయలక్ష్మి, కే.సూర్య లత, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం





కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలోజూన్21అంతర్జాతీయయోగా దినోత్సవాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్య సమితి సమావేశంలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకొనుటకు ప్రతి పాదన చేశారు. డిసెంబర్ 2014లో ఈ తీర్మానాన్ని ఆమోదించారని, 2015 జూన్ 21న మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థినులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిలుపుమేరకు పతంజలి యోగా కేంద్రం నేతృత్వంలో యోగా అధ్యాపకురాలు వి.కమలకుమారి యోగా ఆవశ్యకతను, యోగాసనాలను వివరించినట్లు తెలిపారు. యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ అనే నినాదంతో ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకున్నామని తెలిపారు. యోగా శిక్షకురాలు వి.కమల కుమారి విద్యార్థినులకు, కళాశాల అధ్యాపకులకు యోగా ప్రాముఖ్యత, పతంజలి యోగా కేంద్రం కోసం వివరించటమే కాకుండా వివిధ ఆసనాలను నేర్పించారు. ముఖ్యంగా స్త్రీలు ఎదుర్కొంటున్న శారీరక, మానసిక ఆరోగ్య అసమతుల్యతను తగ్గించుకునే ఆసనాలను వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ ఏవృత్తిలోనైనా, వ్యవస్థలోనైనా పనిచేస్తున్న వారికి మానసిక, శారీరక వత్తిడులవలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, యోగా, మెడిటేషన్ ద్వారా వాటినినియంత్రణలో వుంచవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, యమ్.శ్రీనివాసరావు, కె.నవ్య, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, ఈవెన్‌సి కోర్డినేటర్ మణి హారిక, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారి ఆశ్రమంలో ఉచిత హోమియో వైద్య శిబిరం



రావులపాలెం,మేజర్‌న్యూస్ : మానవులందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలి అంటే ప్రతి ఒక్కరు ధ్యానంతో పాటు యోగాసనాలు నిత్యం పాటించాలని బ్రహ్మకుమారి భవాని అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెంలోని బ్రహ్మకుమారి సేవా కేంద్రంలో ఉచిత హోమియోపతి శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మకుమారి భవాని మాట్లాడుతూ గత ఏడాది కాలంగా స్థానిక బ్రహ్మకుమారి ఆశ్రమంలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరి ఆలోచన విధానం పరిపరి విధాలుగా ఉండటంతో అనారోగ్య సమస్యలు అధికమవుతున్నాయని, అందుచేత ప్రతి ఒక్కరు శ్వాస మీద ధ్యాస ఉంచి ధ్యానంతో పాటు యోగా చేయడం వల్ల పరిపూర్ణ ఆరోగ్యం వంతులుగా అవుతారని భవాని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు యోగ పై చేసిన నృత్య ప్రదర్శన ఆహుతులను అమితంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.